## కోటి మల్లెపూలతో నాగేంద్రుడికి ప్రత్యేక అలంకరణ

అధికృతిక రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



2 లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 31 | జూలై | 2024 | పేజీలు : 8



# రుణమాఫీ సంబురం



రెండో విడత రుణమాఫీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా కార్యక్రమం ప్రారంభం

లక్షన్నర వరకున్న రైతు రుణాలు క్లియర్

అన్నదాతల్లో మిన్నంటిన సంబురాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 30, ఈనెల 19న రూ. లక్ష వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం రెండో విడుతగా రూ. లక్షన్నర వరకు రుణ మాఫీ ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతుల సంబరాలు అంబరాన్నంటాయి. రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రెండో విడత లక్షన్నర రుణాల మాఫీ ప్రక్రియ కు శ్రీకారం చుట్టారు. నిబంధనల మేరకు అర్హులైన రైతుల జాబితాను రూపొందించిన అధికారులు ఈ -కుబేర్ ద్వారా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. రూ. 2 లక్షల వరకు రుణాల మాఫీ పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆప్ డేట్ ఇచ్చారు. లోక సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు 2 లక్షల లోపు పంట రుణాలన్నీ మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సభలో

మిగతా 2లో..

## క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో

## పాఖాల కు చేరిన 27 ఫీట్ల నీటి మట్టం

కొద్ది రోజులలో పాఖాల కు పర్యాటకుల సందడి

2 లో





బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్‌లో

## నిధులు కేటాయించాలి

ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పూర్ణచారి

ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మెమోరాండం

బీసీలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

5 లో



2 లో

## గల్లంతైన ఏబీవీ విద్యార్థి తేజస్వీ

అయోధ్య లో సరయూ నది ఘాట్ వద్ద ప్రమాదం

# కోటి మల్లెపూలతో నాగేంద్రుడికి ప్రత్యేక అలంకరణ

### అధికృతిక రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హావేలి లోని నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి విశేషమైన ఉత్సవాలు జరిగాయని మంగళవారంతో కూడిన కృత్తిక నక్షత్రం ఆషాడమాసంలో రావడం అదికృతిక అంటారని,ఈ ప్రత్యేకమైన రోజులో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కావాడి సమర్పించి, అభిషేకం చేసు కున్న భక్తులకు వివాహ, సంతాన, దీర్ఘకాలిక వ్యాధుల నిర్మూలన జరుగుతాయని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు.ఉదయం 6గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశా రని, కోటి మల్లెపూలతో సహస్రనామార్చనలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి,పూజలు చేసినట్లు ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు,శ్రీహర్షలు తెలిపారు. అధికృతిక రోజు సందర్భంగా హనుమకొండకు చెందిన ప్రముఖ వైద్యులు శివ సుబ్రహ్మణ్యం దంపతులు,మట్టవాడ పోలీస్ స్టేషన్ సిఐ గోపి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాబురావు పాల్గొన్నారు.

# రుణ మాఫీ సంబురం

మొదటి పేజీ తరువాయి..

తెలి పారు. కేవలం పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. అగస్టు 2 నుంచి 14 వరకు తాను విదేశీ పర్యటకు వెళ్తున్నానని తిరిగి రాగానే 2లక్షల రుణమాఫీ ప్రారంభిస్తామని తెలి పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు నిజం చేయడం , వాటిని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర రైతాంగం మొత్తం తమ ఇంట్లో రుణ మాఫీ పండుగ సంబురాలు జరుపుకోవడం మాకు ఎంతో గర్వకారణమని అన్నారు. అనాడు వరంగల్ ఆరడ్స్ కాలేజి లో రైతు లకు ఇచ్చిన మాట మేం మరవలేదని అన్నారు.

# పాఖాల కు చేరిన 27 ఫీట్ల నీటి మట్టం

### కొద్దీ రోజులలో పాఖాల కు పర్యాటకుల సందడి

ఖానాపూరం జులై 30,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలంలో పాఖాల కు చెరువు లో గత రెండు రోజులు గా కురిసిన వర్షంనికి కొత్తగూడం మండల పై గ్రామాల నుండి వచ్చిన వాగుల ద్వారా పాఖల్ చెరువు 27 ఫీట్ల నిటి మట్టం చేరుకుంది ఇలాగే మరో 4 ఫీట్ల నీరు వస్తే పాఖల ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపడ నీరు ఉన్నట్లే అని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాఖల్ చెరువు పూర్తి నీటి మట్టం 31 ఐతే ఇప్పటికి 27 ఫిట్ల నీరు చేరింది మరి కొద్దీ రోజులలో పాఖల్ సరస్సు 31 ఫీట్ల నీరు చేరితే అలుగు (మత్తడి )పోయడం ఖాయం అని పర్యాటకులు సంబరాలు చేస్తున్నారు. అలుగు పోస్తే వేల మంది పర్యాటకులు వచ్చి పాఖలను చూసి సందడి చేస్తారు అని అన్నారు. అలాగే పాఖలలో బోటింగ్ ఏర్పాటు చేయాలి, బోటింగ్ ఉంది కాని లాభం లేదు చూడడానికే బోటింగ్ నడిచినట్టు లేదు అన్ని సౌకర్యంలు ఉంటే బాగుంటుంది అని పర్యాటకులు అంటున్నారు.

## జిల్లాలో 14,700 మందికి

# రూ. 143.8 కోట్లు రుణమాఫీ

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 30, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం 1 లక్ష నుండి 1.50 లక్షల రుణ మాఫీ రెండవ విడుత కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందరి శాసనసభ్యులతో కలిసి అసెంబ్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ లో ప్రారంభించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికల సమయం లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట నిలబెట్టుకున్నా మని అన్నారు, భారత దేశ రాజకీయ చరిత్ర లో ఇది ఒక చారిత్రక ఘట్టం , ఇప్పటికే 1లక్ష రూపాయల రుణం ఉన్న వారికి మాఫీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రైతాంగానికి పంట భీమా, రైతు భరోసా సరైన పద్ధతిలో అందేల రూపకల్పన తయారు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో రైతే రాజు అనేలా తెలంగాణ రైతాంగం గర్వంగా చెప్పుకుంటారని ఆయన అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి గ్యారెంటీ లను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు, ఇప్పటికే జూలై 18 తారీఖు నాడు 1లక్ష లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో , ప్రజా పాలనలో మాకు ప్రతి రోజు సవాల్ అని అన్నారు . ప్రతి సవాల్ ని ఎదుర్కొనే ప్రజా ప్రభుత్వాన్ని సరైన పద్ధతిలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ.సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఎన్నికల సమయం లో చెప్పిన మాటలు నిజం చెయ్యడం వాటినీ నిలబెట్టుకోడవం, రైతాంగం మొత్తం తమ తమ ఇండ్లల్లో రుణ మాఫీ పండుగ సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రైతు తమ పంటలకై తెచ్చుకున్న పంట రుణాన్ని సకాలం సరైన పంటలు పండక అదే రైతు ఆత్మహత్యకి పాల్పడుతున్న సందర్భాలలో వచ్చిన ఆలోచేనే 'రైతు రుణ మాఫీ' , అన్నారు.ఆనాడు వరంగల్ ఆరట్స్ కాలేజీ లో రైతులకు ఇచ్చిన






మాట మేం మర్వలేదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి విడుత లో 25 వేల మంది రైతులకు 142కోట్ల మొత్తం రుణ మాఫీ జరిగినట్లు తెలిపారు , అలాగే ప్రస్తుతం 14 వేల 700 మంది రైతులకు 143.83 కోట్లు రుణ మాఫీ జరిగినట్లు పేర్కొన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల 300 మంది రైతులకు రుణ మాఫీ జరగలేదని వీరికి కూడా త్వరలోనే రుణ మాఫీ జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు . బ్యాంకర్లు , వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రుణ మాఫీ మొత్తాన్ని తమ తమ ఖాతాలో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. 3వ విడుత రానున్న 10-15 రోజులల్లో రుణ మాఫీ కార్యక్రమం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రం లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు , ప్రతి బ్యాంక్ ముందు గ్రీవెన్స్ సెల్ ఫోన్ నెంబర్లను ప్రదర్శిస్తున్నాయని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ రుణ మాఫీ కి సంబంధించిన అన్ని పనులు సకాలంలో చేస్తున్న అధికారులను అభినందిస్తూ , ఎక్కడ ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సరైన సమాచారం తో అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. అక్కడికి వచ్చిన రైతు రుణ మాఫీ లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి ఊరు పేరు , వారికి అయిన రుణ మాఫీ మొత్తం, ఈ సారి వేసిన పంటల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం 5 మంది రైతులకు రుణ మాఫీ చెక్కుల పంపిణీ చేశారు.ఆకార్యక్రమంలో కూడా చైర్మెన్ ఇనగా ల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల రైతులకు రుణ మాఫీ జరగకపోతే మానవతా దృక్పథం తో తప్పులు సరి చేసి రైతులకు రుణ మాఫీ జరిగేటట్లు బ్యాంకర్లను కోరారు. వచ్చిన రుణ మాఫీని వేరే పనులకు ఉపయోగిచకుండా వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించుకొని అబివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యయసాయ అధికారి రవీందర్ సింగ్, డి.సి.ఓ నాగేశ్వర రావు, జిల్లాలో ఉన్న బ్యాంక్ మేనేజర్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 30, మేజర్ న్యూస్: ఆటోల్లో ప్రయా ణించే ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత మీపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలి పారు. వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటి ఆటో డ్రైవర్ల అవ గాహన సదస్సును మంగళవారం స్థానిక ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్లో ఏర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా హాజరైన సదస్సులో ముందుగా ఆటో డ్రైవర్లు ఏ విధంగా రోడ్లపై ఏ విధంగా డ్రైవింగ్ చేయాలి, ఎలాంటి నిబంధనలను పాటించాల్సి ఉంటుందనే దానిపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆర్.టి.ఓ అధికారులు సూచించారు. సదస్సు లో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పలువురు ఆటో డ్రైవర్లు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖాకీ యూనిఫారం ధరించే పోలీస్, ఆటోడ్రైవర్లు ఇరువురు ప్రజలకు సేవలందించే వారమని తెలిపారు. ప్రధానంగా నగరంలో ఎంతో మంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్నారని పేర్కొన్నారు. వీరికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే భీమా నుండి ఎలాంటి లబ్ది రాదని, క లైసెన్స్ లేని డ్రైవర్లకు ట్రాఫిక్ , ఆర్.టి.ఒ అధికారులతో సమన్వయంతో లైసెన్సు అందించేందుకు పూర్తిగా కృషి చేస్తామని తెలిపారు. నగరంలో తిరిగే ఆటోలకు సంబంధించిన పూర్తి వివరా లను సంబంధిత ట్రాఫిక్ స్టేషన్లలో ఉండే విధంగా ఆటో డ్రైవర్ల యూనియన్ జాగ్రత్త పడాలని, ఆటో డ్రైవర్ల క్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రధానంగా అర్ధరాత్రి వేళకూడా ట్రై సిటికి వచ్చిన ఇతర ప్రదేశాల నుండి వచ్చే ప్రజలను ఆటో డ్రైవర్లను వారిని క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తారనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలన్నారు. ముఖ్యంగా



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ఆటోలను నడపాల్సి ఉంటుందని చెప్పారు. రోడ్లపై ఇతర వాహనదారులకు ఇబ్బంది పెట్టే విధంగా రోడ్లపై ఆటోలను నిలపవద్దని,ఆటో వెనుక భాగంలో ఎలాంటి ప్రచార పోస్టర్లు లేకుండా చూడాలని, సౌండ్ బాక్సు, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు. మీరు చేసే చిన్న పోరపాట్ల వల్ల ఎంతో మంది ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం పోంచి ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. సదస్సులో తమ ఆటో ప్రయాణికులు మరిచిపోయిన ఖరీదైన వస్తువులని తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్లను పోలీస్ కమిషనర్ సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగృతి కళాబృందం సభ్యుల బృందాగానం ఆటో డ్రైవర్లను ఆలోచింపజేసినవిగా ఉన్నాయి. కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ,షూకూర్,నాగబాబు,ఆర్.టి.ఓ అధికారులు రామేష్ రాథోడ్, జైపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐలు విజయ్, రామారావు,ఉమాకాంత్ తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్**

**రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి 9 మండలల్లో గ్రీవెన్స్ సెల్**

**రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు**

**12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ**

**ప్రతి కుటుంబనికి ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు**

**సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ములుగు, సూర్య ప్రతినిధి జులై 30 (మేజర్ న్యూస్): లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు విడుదల చేసి రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని



రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడుదలలో కలిపి మన జిల్లాలో మొత్తం 19 వేల 644 మంది రైతులకు 137 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 12 వేల 906 రైతులలో దాదాపు 99 % మేర రుణాలు ఖాతాల్లో జామచేయడం జరిగింది. ఇప్పటి వరకు 11 కోట్లను రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 6738 రైతులకు 67 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డిసిఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఏస్ సీఏస్ సొసైటీ చైర్మెన్లు, సిఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలని వినతి



నర్సంపేట/ దుగ్గొండి జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతు కూలీ సంఘం, పిఓడబ్ల్యు స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని అలాగే ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ దుగ్గొండి మండల తహసిల్దార్ , ఎంపీడీవోలకు మంగళవారం వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్, శివరాత్రి కుమారస్వామి ఎలకంటి చిన్న కుమారస్వామి భాష బోయిన అనిత కడారి సురేష్ నల్లగొండ రాజ్ కుమార్ గట్టు మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంత వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షులు ఎస్. కె. సల్మాన్**

కొత్తగూడ, జూలై,30 (మేజర్ న్యూస్ (సూర్య): ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను నెరవేర్చాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయు కొత్తగూడ మండల అధ్యక్షులు సల్మాన్ పాషా మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి వివిధ సమస్యలపై వారధిగా ఉంటూ ఎన్నో కష్టనష్టాలను వచ్చి నిష్పక్షపాతంగా మా కర్తవ్యాలను నిర్వర్తిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఏజెన్సీ ప్రాంతంలో సొంత ఇల్లు లేక అనేక కష్టనష్టాలను ఓర్చి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తున్నాం అని, ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో మేము ఆశించిన స్థాయిలో మాకు ఎటువంటి న్యాయం జరగలేదు, పైగా అవమానాలు చీత్కారాలు మాకు మిగిలాయి. ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వంలోనైనా మాకు తగు న్యాయం చేస్తారని ,ప్రస్తుత పాలక పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రధానంగా ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన హెల్త్ కార్డుల మంజూరు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ కళాశాల మరియు పాఠశాలలో ఉచిత విద్యా అవకాశాలు కల్పించే విధంగా మరియు ఏజెన్సీ ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు జర్నలిస్టులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఉబ్బని శ్రీహరి,గంగిశెట్టి రాకేష్ వర్మ, ఈక నరేష్, కోశాధికారి బైరబోయిన అశోక్, శ్యామ్, దేవేందర్, లక్ష్మీనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యువసేన అండ



గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చాపుర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నమిండ్ల స్నేహలత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న యువసేన సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50కేజీల బియ్యం,కొంత నగదు ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు.కార్యక్రమంలో పెరుమండ్ల ప్రవీణ్,మర్రి కుమారస్వామి, వీరగోని శరత్,బోల్లి అశోక్, కునూరు సాయికృష్ణ,మంద జ్ఞానతేజ కోల సునీల్, నరేష్,ప్రశాంత్, శేఖర్,రాకేష్ పవన్, గణేష్, సిద్ధు,నమిండ్ల రవి, పాకాల సాంబయ్య, సతీష్, రవీందర్ పాల్గోన్నారు.

## నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



నర్సంపేట జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని ద్వారకపేట, సర్వాపురం గౌడ సంఘము మాజీ అధ్యక్షులు విలసాగరం సుదర్శన్ గౌడ్ సోమవారం అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. కీశే. సుదర్శన్ గౌడ్ పార్థీవ దేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్.నాయకులు పూలమాల వేసి నివాళులు అరించారు. అనంతరం సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్,చెన్నారావు పేట మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, గంధసిరి సాంబరాజు గౌడ్, నర్సంపేట విలసారపు నరేందర్ గౌడ్, సంపత్ గౌడ్, పులి తిరుపతి గౌడ్, గిరగాని దుర్గేష్ గౌడ్ ,ఊడ్గుల సునీల్ గౌడ్ లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య); పట్టణం సర్వాపురానికి చెందిన విలసాగరపు సుదర్శన్ గౌడ్ మరణించగా మంగళవారం సుదర్శన్ మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పున్నం నరసింహారెడ్డి, కొప్పు అశోక్, ఈదుల శ్రీను,లాక్కార్సు రమేష్, ఓర్సు వెంకన్న, వేమ రాజేంద్రప్రసాద్, ఎడ్ల రాజేష్, ఎర్రబెల్లి కుమార్, ఎడ్ల మధు, వరగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చెల్లించాలి

## జనగామ జిల్లా వ్యాప్తంగా మొదటి రెండవ విడుతల కలిపి 330 కోట్ల రుణమాఫీ

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 30, (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమం రెండవ విడత జనగామ జిల్లా కలెక్టరేట్లో రైతుల సమక్షంలో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను, అధికారులు దేశించి మాట్లాడారు. జనగామ జిల్లాలోని రైతాంగం రుణమాఫీని ఎలాంటి అడ్డంకులు లేకుండా పొందేలా జిల్లా స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో మొదటి విడత 174 కోట్లు లక్ష రూపాయలు రుణాలు మాఫీ చేయగా రెండో విడత 180 కోట్ల రూపాయలను రాసి ప్రభుతో మంజూరు చేసిందని ఆయన తెలిపారు. మొదటి విడతలో 26,374 మంది రైతులకు లబ్ధి చేకూరగా, రెండవ విడతలో 15,419 మంది రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులు, వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు సమగ్రమైన ప్రణాళిక రచించి ఒకేసారి బ్యాంకుల వద్దకు రైతులు రాకుండా చూడాలని అన్నారు. రైతులు గ్రామాల వారిగా ఈరోజు సంప్రదించాలన్న అంశాలపై సంబంధిత కార్యాలయాలు గ్రామపంచాయతీలు ఆయా కార్యాలయంలో తేదీలను ప్రకటించాలని కలెక్టర్







ఆదేశించారు. నాన్ ఎన్ పి ఏ ఎన్ పి ఎల్ తో పాటు గద్వాల్ ఎంపియలు 2004 గుర్తించి ఏఈవోలు క్లస్టర్ల వారిగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో లిస్టులను డిస్ప్లే చేయాలని తెలిపారు .కొంతమంది రైతులు ఆధార్ కార్డు మిస్ మ్యాచ్ కావడంతో లిస్టులో పేరునప్పటికీ రుణమాఫీ పొందలేక ఇబ్బందులు గురవుతున్నారని ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ అయినా ఏఈవోలు బ్యాంకర్లు జిల్లా అధికారులు సమిష్టిగా కూర్చుని రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు జనగాం జిల్లాలోని 12 మండలాలతో పాటు జిల్లాకు కలిసి ఉన్న సిద్దిపేట స్టేషన్గన్పూర్ పాలకుర్తి నియోజకవర్గాలకు చెందిన రైతులను కలుపుకుంటే జిల్లా నుండి దాదాపు 600 కోట్ల రూపాయల రుణమాఫీ రైతులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతోపాటు అగ్రికల్చర్ డీఏవో వినోద్ కుమార్, జనగామ, స్టేషన్గన్పూర్ ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు వివిధ మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు రుణమాఫీ చెక్కులను అందించారు.

## దోమలు కుట్టకుండా ప్రతి కుటుంబంలో దోమతెరలు వాడాలి

### సబ్ యూనిట్ అధికారి వడ్డబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, జులై 30, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రావు కాలనీ సబ్ సెంటర్ బెస్త బజార్ లో మంగళవారం యూపిఎస్సి నిర్వహించిన వైద్య శిబిరం ను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అలాగే మురికి గుంతలలో తిమోపోస్ మరియు బ్లీచింగ్ పౌడర్ని వేయించారు అలాగే వైద్య శిబిరం నందు 42 మందిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని మరియు జ్వరం వచ్చిన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించి ల్యాబ్ కు పంపడం జరిగింది అలాగే ఈ సీజన్లో వచ్చే వ్యాధులను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, ఏఎన్ఎం పద్మావతి, మమత ఆశా వర్కర్ జనని సిబ్బంది మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన వర్ధన్నపేట పోలీసులు

### పాల్గొన్న వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య



వర్ధన్నపేట జూలై30(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వెస్ట్ జోన్ డీసీపీ ఆదేశానుసారం వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో 370 రూపాయల విలువగల నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్లు, రూపాయలు 12,320/- విలువ గల ఐడి లిక్కర్ బాటిల్స్, నెంబర్ ప్లేట్స్, పేపర్స్ లేని 18 ద్విచక్ర వాహనాలు, నాలుగు ప్యాసింజర్ ఆటోలు, ఒక గూడ్స్ ఆటో, ఒక ఇసుక ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేశామని ఏసిపి నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ సైబర్ నేరాలు గురించి రైతులు అప్రమత్తంగా ఉండాలని. పేపర్స్ లేకుండా వాహనాలు కొనుగోలు చేయకూడదని, నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్లు అమ్మకూడదు, కొనకూడదని, బెల్ట్ షాపులు నిర్వహించకూడదని తెలిపారు. ఎవరైనా చట్టాలను అతిక్రమించి ప్రవర్తించినచో చట్టరీత్యా కేసులు నమోదు చేయబడనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ, వర్ధన్నపేట సబ్ డివిజన్లోని 9 మంది ఎస్ఐలు, ఇద్దరు ఏఎస్ఐలు, 14 మంది కానిస్టేబుల్స్, ఇద్దరు హోంగార్డులు పాల్గొన్నారు.



# బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

### వనమహోత్సవంలో మొక్కలు విరివిగా నాటాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, జులై 30, మేజర్ న్యూస్: బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టి తద్వారా ఆదాయ వనరులు పెంచాలని మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం స్థానిక బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగాం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ కుంటకు ఎంతో ప్రాధాన్యత కల్పించాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోజు ఉదయం, సాయంత్రం వచ్చే వాకర్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.మున్సిపాలిటీ నిబంధనల మేరకు వ్యాపార సంస్థలు ద్వారా ప్రచార బోర్డ్స్ కి ఛార్జ్ చేయాలని , లైటింగ్, డిస్ట్ బిన్స్ ఏర్పాటుకు అలాగే కొత్త ప్రచార బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కుంట ప్రాంతాన్ని పరిశుభ్ర ఉంచాలని ముఖ్యంగా గడ్డిని తొలగించాలని అలాగే కుంటలో దుస్తులు ఉతికేందుకు రానివ్వవద్దని, మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని అవసరమైతే మరొక మరుగుదొడ్డి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, కూలిన గోడను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. వనమహోత్సవం లో భాగంగా కుంట కట్ట పొడవున అలాగే ముందు ప్రాంతాలలో విరివిగా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిదంగా పిల్లలు ఆటలకై క్రికెట్ కోర్ట్ తో పాటు ఇతర ఆటలకు సదుపాయాలు కల్పించాలని కుంటను నిరంతరం మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అలాగే బతుకమ్మ కమిటీ, వచ్చే వాకర్స్ తో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏ. ఈ మహిపాల్, వార్డు కౌన్సిలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.





# గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి




### సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

చెన్నారావుపేట జూలై 30 (సూర్య మేజర్ న్యూస్): గుడిసె వాసులకు వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం ధర్నా, రాస్తారోకోను నిర్వహించారు. పనికర గ్రామ శివారులోని గుట్ట సమీపంలో 2007 సంవత్సరం నుండి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకోగా నాటినుండి నేటి వరకు నివాసం కొనసాగిస్తున్న నిరుపేద గుడిసె వాసులను కొందరు భయ భ్రాంతులకు గురిచేసి కొంతమంది గుడిసెలను తొలగించడం జరిగిందన్నారు. తక్షణమే పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం చెన్నారావుపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో కొద్దిసేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అనంతరం చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్, ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ లు వచ్చి గుడిసె వాసులకు నచ్చజెప్పడంతో ధర్నా, రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి కడు నిరుపేద ప్రజలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే నిరుపేదలతో కలిసి దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, సిపిఐ నాయకులు కనుకుల దేవపాల, నీరటి రజిత, మైదం యాకయ్య, చిలకలపల్లి శ్రీను, ఎండి ఫయాజ్, వీరస్వామి, వీరయ్య, రాజేష్, కనుకుల రాజు, ముత్యాల శ్రీలత, సావిత్ర, సాయి, వెంకట్, శ్రీ లక్ష్మి, యాదలక్ష్మి, పండుగ సౌందర్య, నీరటి సుగుణ, తదితరులు పాల్గొన్నారు.





### బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్‌లో

# నిధులు కేటాయించాలి

హనుమకొండ , జూలై 30, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిన కామారెడ్డి బీసి డిక్లేరేషన్ కు బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బిజేపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజేపి జిల్లా అధ్య క్షురాలు రావు పద్మ మాట్లాడుతూ బీసీ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కు వెంటనే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గాడిద గుడ్డు పెట్టడం అనేద ఎంత నిజమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కూడా అంతే వాస్తవమని ఎద్దేవ చేశారు. కార్య క్రమంలో గురుమూర్తి, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, శివ కుమార్, రావుల కిషన్, కొలను సంతోష్ రెడ్డి, ఆర్ పి జయంత్ లాల్, తాళ్లపల్లి కుమారస్వామి, గురిజాల శ్రీరాం రెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైన ఏబీవీ విద్యార్థి తేజస్వీ

### అయోధ్యలో సరయూ నది ఘాట్ వద్ద ప్రమాదం

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 30, మేజర్ న్యూస్: జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఏబీవీ విద్యార్థి తేజస్వీ ఆయోధ్య లో సరియూ నది ఘాట్ వద్ద గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన తాళ్లపల్లి నాగరాజు సిద్దిపేట రోడ్డు ఓం సాయి ఫంక్షన్ హాల్ యాజమాని కుటుంబ సభ్యులతో పాటు అయోధ్యలోని రామ మందిరం సందర్శనార్థం వెళ్లారు. ప్రమాదవశాత్తు నాగరాజు కూతురు తేజస్విని అయోధ్య ఘాటు వద్ద నీటిలో పడిపోగా ప్రమాదం సంభవిం చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా పక్కడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**


**రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు**

**12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు రెన్యువల్స్ మాఫీ**

**సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల**

**కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్, టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు**



వరంగల్ టౌన్, జూలై 30, మేజర్ న్యూస్: లక్ష నుండి లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, టెస్కాబ్ చైర్మన్. రవీందర్ రావు, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రెండవ విడదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 36 వేల 561 మంది రైతులకు 255.58 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 22 వేల 51 మంది రైతులకు దాదాపు 113 కోట్ల రూపాయల మేర రుణాలు రైతుల ఖాతాల్లో జమచేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద వరంగల్ జిల్లాలో ఉన్న 14 వేల 510 మంది రైతులకు రూ.142 కోట్ల 58 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. జిల్లాలోని 13 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని , మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నిని రవీందర్ రావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో రుణమాఫీ ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఇప్పటికే లక్ష రూపాయల రుణం ఉన్నవారికి రుణమాఫీ జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రైతాంగానికి పంట బీమా, రైతు భరోసా అందించి రైతే రాజు అనేలా తెలంగాణ రైతాంగం గర్వంగా చెప్పుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, టెస్కాబ్ చైర్మన్, ఆదనవు కలెక్టర్ చేతుల మీదుగా రెండో విడత రైతు రుణ మాఫీ చెక్కు ను రైతులకు అందజేశారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, జిల్లా ఉద్యానవనాల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, మండల అధికారులు,పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణ కోసం సంఘాన్ని బలోపేతం చేద్దాం

**మాదిగ, ఉపకులాల మానుకోట జిల్లా సంఘ జిల్లా కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ కటుకూరి ప్రసాద్**



మహబూబాబాద్ టౌన్, జులై 30, మేజర్ న్యూస్ (సూర్య): మాదిగ, ఉపకులాల మానుకోట జిల్లా సంఘ జిల్లా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ కటుకూరి ప్రసాద్ నియామకం అయ్యారు. జిల్లా కేంద్రంలోనిఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో మంగళవారం ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టులు ధర్మారపు శ్రీనివాస్, వల్లపుదాసు సుధీర్ కుమార్, ఇరుకుళ్ల కిరణ్ కుమార్, లేతాకుల గోపి, చింతకుంట్ల యాకాంబరం, కొత్తపల్లి కిషోర్ కుమార్, మాదాసు మహేష్ పాల్గొన్నారు. సంఘం ఏర్పాటు, బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ కోసం సంఘ సభ్యులు ఆగస్టు 10వ తేదీన(శనివారం)ఉదయం 11.00గంటలకు హాజరుకావాలని ఆడహక్ కమిటీ కన్వీనర్ ప్రసాద్ కోరారు.



## గార్లగడ్డ తండాలో కార్డన్ సెర్చ్

**గుడుంబా,గుడుంబా పానకం,ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్న అధికారులు**

నర్సంపేట జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా , ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ల ఆదేశాల మేరకు మండలంలోని రాజుపేట శివారు గార్లగడ్డ తండాలో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు.ఈ క్రమంలో గార్లగడ్డ తండాలో 800 లీటర్ల గుడుంబా పానకం , 15 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని తెలిపారు.అనంతరం తండ వాసులకు సైబర్ క్రైమ్, నార్కోటిక్ ,గంజాయి, ట్రాఫికింగ్. డయల్ 100 , డయల్ 1930, కొత్త చట్టాల పైన అవగాహన కల్పించమని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట సీఐ రమణమూర్తి, దుగ్గొండి సిఐ , నర్సంపేట ఎక్సైజ్ సీఐ దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి**

**స్వామి వివేకానంద విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన ఉద్యమకారులు**



చెన్నారావుపేట జూలై 30 (సూర్య మేజర్ న్యూస్): ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డు, బస్ పాసు వర్తించే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు, మండల అధ్యక్షుడు ఉప్పునూతల లింగమూర్తి, బండారి మంజుల, నూకల ముత్తయ్య, రాజు, లక్ష్మణ్, వీరాసింగ్, గణేష్, చక్రు నాయక్, వెంకట్రాములు, కొమురయ్య, పోషాలు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల సింగల్ విండో సొసైటీ అధికారుల అవినీతి బాగోతం...?


రెండు రుణాలు ఉన్న బాధితులు

ఆలస్యంగా వెలుగులోకి
ఒకే సర్వే నెంబర్ పై రెండు రుణాలు
రైతుకు ఇచ్చింది ఒక రుణం
అధికారులు కాజేసింది మరో రుణం
రుణమాఫీ కావడంతో బయటపడ్డ అధికారుల అవినీతి బాగోతం
ఒకే సర్వే నెంబర్‌పై
రెండో రుణం ఏంటి అంటూ రైతులు ఆగ్రహం
మా సర్వే నెంబర్‌లపై రెండో రుణం రుసుము ఎక్కడికి వెళ్ళింది
రుణం కాజేసిన వారి బండారం
బయటపడాలంటూ అన్నదాతలు ఆగ్రహం


పరకాల రూరల్ జూలై 30 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజులను చెయ్యాలనే లక్ష్యంతో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడంతో పరకాల సింగల్ విండో సొసైటీ అధికారుల అవినీతి బాగోతం బయటపడింది. పరకాల సింగల్ విండో సొసైటీలో రుణం తీసుకున్న పరకాల మండలం నాగారం గ్రామ రైతులు మా రుణం మాఫీ కావడం జరిగిందా చూడండి అంటూ సొసైటీ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉండగా వారి ఒక సర్వే నెంబర్ పై రెండు రుణాలు తీసుకున్నట్లు బయటపడుతున్నది. ఒకే సర్వే నెంబర్ పై రెండు రుణాలు మాకు ఎప్పుడు ఇచ్చారు.మేము తీసుకున్నది ఒక రుణం మాత్రమే రెండో రుణం ఎవరు తీసుకున్నారంటూ అది బయటపడాలంటూ అన్నదాతలు పరకాల సింగల్ విండో సొసైటీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ అధికారులు అన్నదాతలకు ససేమి సరిచేసి చెప్తాం ఆధార్ కార్డు డబుల్ పడింది ఆగండి అంటూ వింత సమాధానాలు చెప్తున్నారు.అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీసుకున్నది ఒక రుణం మరో రుణం ఎవరు తీసుకున్నారు .అట్టి రుణం డబ్బులు ఎక్కడికి వెళ్లాయి. అధికారులు కాజేశారా. లేక ఏం జరిగింది.ఈ అవినీతి బాగోతం బండారం బయటపడాలంటూ అన్నదాతలు మండిపడుతున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు పరకాల సింగల్ విండో సొసైటీ పరిధిలో వందల సంఖ్యలో రైతుల ఒక సర్వే నెంబర్ పై సొసైటీ అధికారులు రైతులకు ఒక రుణమిచ్చి అదే సర్వే నెంబర్ పై రెండో రుణం తీసుకుని కాజేసినట్లు కళ్ళ ముందు కనబడుచున్నది. పరకాల సింగల్ విండో సొసైటీ అధికారుల చేతివాటం వలన రెండు రుణాలు పొందడం వలన ఎంతోమంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో మా రుణమాఫీ ఎలా మేము ఏమి చేయాలంటూ మా సమస్య పరిష్కారం ఎవరు చేయాలంటూ మాకు రుణమాఫీ కావాలంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . రైతులు మొదటి రుణం తీసుకున్నది చిన్న మొత్తంలో ఉంది.అదే సొసైటీ అధికారులు అదే సర్వే నెంబర్ పై రెండో రుణం తీసుకున్నది .పెద్ద మొత్తంలో ఉండడంతో రుణమాఫీ కాలేక పోవుచున్నదని దీని అంతటికి కారణం సొసైటీ అధికారుల అవినీతి బాగోతమే కారణమని ఈ అవినీతికి పాల్పడిన వారిపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ అదేవిధంగా సొసైటీ జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ఈ అవినీతికి పాల్పడిన అధికారులను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని రెండు రుణాలు ఉన్న రైతులను గుర్తించి వారికి రుణమాఫీ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఇలాంటి అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలని అన్నదాతలు వాపోతున్నారు.


సొసైటీ కార్యదర్శి రమేష్



పరకాల సొసైటీ కార్యాలయం

**ఈ అవినీతి బాగోతంపై జిల్లా డిసీఓ నాగేశ్వరరావును ఫోన్ ద్వారా వివరణ కోరగా ఫోన్ కు స్పందించలేదు..**


సొసైటీ చైర్మన్ నాగయ్య

పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్యను వివరణ కోరగా. ఒక రైతుకు పరకాల సింగల్ విండో సొసైటీలో ఒకే రుణం ఉంటుందని అవి 2018 సంవత్సరం ముందే ఇచ్చిన రుణాలు మేము పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు రుణాలు ఇవ్వలేదు అని అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడంతో పరకాల సింగల్ విండో సొసైటీ పరిధిలో ఒక్కొక్క రైతుకు రెండు రుణాలు ఉన్నట్లు సొసైటీ కార్యాలయానికి రైతులు రావడం జరుగుతుందని దీనికి కారణం సింగల్ విండో సొసైటీ అధికారే ముఖ్య కారణమని చాలామంది రైతులు రెండు రుణాలు తీసుకున్నట్లు వస్తున్నారని మమ్మల్ని సంప్రదించడం జరుగుతుందని ఈ అవినీతి భాగోతంపై జిల్లా అధికారుల దృష్టి కూడా తీసుకెళ్తామని వారు అన్నారు..

# విద్యార్థులను జీవితాలతో చలగాటం ఆడవద్దు



## ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతి బసు

మహబూబాబాద్ టౌన్, జులై 30, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఎస్ఎఫ్ ఐ జిల్లా కో కన్వీనర్ గందసిరి జ్యోతి బసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఆర్వో కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మానుకోట తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల విషయంలో ఒక మహిళ అధికారి విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు, దరఖాస్తు చేసుకున్న దృవపత్రాలను రిజెక్ట్ కొడుతుంది అని అన్నారు. దీంతో విద్యార్థు లు పలుమార్లు తహసిల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు.జిల్లా లోని మహబూబాబాద్ మండల తాసిల్దార్ కు రెవెన్యూ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆలస్యం చేయకుండా త్వరగా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కళాశాలలో, వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు వచ్చిన విద్యార్థులకు కుల, ఆదాయం, ని వాస ధ్రువీకరణ పత్రాలు అవసర పడతాయని, కళాశాలలో, పాఠశాలలో చేరుతున్న విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ఆలస్యం అయితే సీట్లు పొందుటకు అవకాశం లేకుండా పోతుందని, సర్టిఫికెట్లు పొందటం ఆలస్యం అవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక భయాందోళనకు గురవుతారని, తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వెంటనే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, లేనియెడల ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న ఆందోళన చేస్తామని. హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్,నాయకులు మహేష్,వినయ్ ,ప్రణయ్ ,మనోజ్ పాల్గొన్నారు.

# గొర్రెకుంటలో పౌరహక్కుల దినోత్సవం

**గ్రామంలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు**

**గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం**

**సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం**


**గీసుగొండ తహశీల్దార్ రియాజుద్దీన్**




గీసుగొండ జులై 30 మేజర్ నీస్ (సూర్య): మండలంలోని గరీబ్ నగర్, గొర్రెకుంట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించినట్లు గీసుగొండ తహశీల్దర్ ఎం.డి రియాజుద్దీన్ తెలిపారు.సీసీ రోడ్లు, మంచినీటి సదుపాయం,డ్రైనేజ్ సిస్టం,లైటింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.సమస్యలను సంబంధిత అధికారులకు, మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి తీసుకొని వెళ్తానని తాహసిల్దార్ తెలిపారు. గొర్రెకుంట గ్రామంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీలో అర్హులైన వారికి అందరికీ లోన్లు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కావాలని ఎస్సీ కార్పొరేషన్ కు విన్నవించారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్ నమిండ్ల చిన్నస్వామి,సంజీవ్, సారయ్య, రమేష్ ,గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పంట రుణాలు మంజూరు చెయ్యాలి

## బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి రూరల్ జూలై 30 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో రెండో విడత 8754 మంది రైతులకు 95,95,47,866 రూపాయలు రుణమాఫీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతి కుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఎల్డిఎం తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సహకార సంఘాల సీఈవో లు, రైతులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 16502 మంది రైతులకు 85,00,12,230 రూపాయలు రుణ మాఫీ జరిగినట్లు తెలిపారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత రుణ మాఫీలో 8754



మంది రైతులకు 95,95,47,866 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ జరిగినందున రైతులు బ్యాంకులకు ఎలాంటి బకాయిలు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి పంట రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లు ను ఆదేశించారు. మొదటి, రెండో విడతలో ఏదేని సాంకేతిక కారణాలు వల్ల రుణ మాఫీ జరగని రైతులు మండల, జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సహకార సంఘాలు ద్వారా రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ ప్రక్రియ నిధులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సహకార సంఘాల సీఈఓ లను ఆదేశించారు. తదుపరి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ జరుగుతుందని అన్నారు.





## బురదమయంగా ఊకల్ సొసైటీ కార్యాలయం

**ఇబ్బందులు పడుతున్న రైతులు**

**బురదలో దిగబడుతున్న లారీలు**


**మరమ్మతులు చేయించాలి**

**కక్కేర్ల శ్రీనివాస్ - ఊకల్ సొసైటీ డైరెక్టర్**



గీసుగొండ జులై30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ సొసైటీ కార్యాలయ ప్రాంగణం మొత్తం బురదమయంగా మారడంతో కార్యాలయంకు రావడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఊకల్ సొసైటీ డైరెక్టర్ కక్కేర్ల శ్రీనివాస్ తెలిపారు. కార్యాలయంలోకి బండ్లు రాలేని పరిస్థితి నెలకొందని,మందు బస్తాలకోసం వచ్చిన రైతులు బురద కారణంగా ఇబ్బందులు పడుతున్నారని,బురద ఎక్కువగా ఉండటంతో కార్యాలయంలోకి వెళ్లలేక పోతున్నారని,బండ్లు బురదలోకి దిగడంతో ముందుకు పోలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఊకల్ సొసైటీ కార్యాలయానికి గీసుగొండ ,సంగెం మండలాలకు చెందిన రైతులు వస్తారని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్య ను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.

# రెండవ విడత రైతు రుణమాఫీ నిధులు మంజూరు




## రూ.178, కోట్ల 39, లక్షల 509, వేల నిధులు మంజూరు

మహబూబాబాద్ ప్రతినిధి, జులై30,మేజర్ న్యూస్ (సూర్య): రైతు రుణమాఫీ రెండవ విడత (లక్ష నుండి లక్ష యాభై వేలు) కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతదితరులు కలిసి హైదరాబాదు నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత వ్యవసాయ, సహకార, శాఖ, బ్యాంకు అధికారులు, రైతు ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ వర్చువల్





కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమం ద్వారా జిల్లాలోనీ (18)మండలాల (16611) మంది రైతు కుటుంబాలకు రూపాయలు, 178, కోట్ల 39, లక్షల 509, వేల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు, లక్ష నుండి లక్ష యాభై వేల లోపు ఋణలు ఉన్న రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందన్నారు, నేరుగా రైతుల ఖాతాలలో జమ అయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని బ్యాంకర్లు, వ్యవసాయ సహకార శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు నరసింహారావు, అలివేలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, వివిధ సొసైటీల ఛైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.